# సూర్య

17వ వసంతంలోకి

www.suryaa.com

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 23, జనవరి 2024 పేజీలు - 8


## గడ్డం ప్రసాద్ కుమార్‌ని పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, బండ ప్రకాష్



నల్లగొండ జిల్లా బ్యూరో

ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందిన తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను సోమవారం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పరామర్శించారు. హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు.

## "సూర్య" దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- సమస్యలను వెలికి తీసేవే పత్రికలు
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తాయి
- ఎమ్మెల్యే బాలునాయక్‌ను సన్మానించిన సూర్య బృందం
- క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ నివాస కార్యాలయంలో సోమవారం సూర్య దినపత్రిక డైరీ, క్యాలెండర్‌ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలు నాయక్‌ను సూర్య విలేఖరుల బృందం కొండమల్లేపల్లి ఎం.శ్రీనివాస్ రెడ్డి, డిండి మధుసూదనాచారి, దేవరకొండ చంద్రమౌళి, చందంపేట రాజేష్, నేరేడుగోమ్ము శంకర్ గౌడ్, చింతపల్లి అశోక్ విలేఖర్లు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం విలేఖరులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో మాకు ఎంతో సహకారం చేశారని, విలేకర్ల సహకారం మరో భూమిని విలేకర్ల సమస్యలు పరిష్కరించుటకు సహకరిస్తామన్నారు. మన పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తాయని, సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి అధికార దృష్టికి తీసుకు వచ్చినప్పుడే సమస్యలు పరిష్కారం కావడానికి ఎక్కువగా దోహదపడతాయి అన్నారు. సూర్య దినపత్రిక రాష్ట్రంలోనైనా, దేవరకొండ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో సైతం వార్తలను నిర్భయంగా, నిర్మోహమాటంగా రాయుటకు వెనుకాడబోరని నిజమైన సమస్యలను నిర్మొహమాటంగా రాసినప్పుడే జర్నలిజం అంటారని అన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను వెలికి తీసి వార్తలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాల్సిన బాధ్యత పత్రికల పైనే ఉంటుంది అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరుల బృందం దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అలంపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంటరీ కోఆర్డినేటర్ సభ్యులు ఎం.ఏ.సిరాజ్ ఖాన్,దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, కోల్ ముంతల పహాడ్ సర్పంచ్ రామావత్ రవి నాయక్, చిన్న ఆడిసర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రామ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట్ల జగదీష్ పటేల్, పాండు నాయక్, శుక్రునాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

### పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నల్లగొండ జిల్లా బ్యూరో



ప్రజల సౌకర్యార్థం ప్రతి వారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 20 మంది అర్జీదారులతో నేరుగా జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు



నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ జిల్లా కేంద్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని, అదే విధంగా జీఓ 59 ద్వారా జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ ల రద్దు నిర్ణయాన్ని వెంటనే ప్రకటించాలని మంత్రి కోమటిరె డ్డి వెంకట్‌రెడ్డి కి నల్లగొండ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. సదరు రెండు విషయాల్లో సత్వర చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంత్రికి సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. హౌసింగ్ సొసైటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జయశంకర్, యాదగిరి, మల్లేశం, రమేష్, రామకృష్ణ, తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## మీ బండారం బయటపెడతాం

### ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్‌డే

### అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తాం.....

### రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ జిల్లాలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజావాణి ముఖ్య ఉద్దేశం ప్రజల గుండె చప్పుడు వినే కార్యక్రమం అన్నారు. ప్రజల కష్టాలను, బాధను విని అభాగ్యులైన వారి సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం వీటిని నిషేధించడం జరిగిందన్నారు. కానీ నేడు ప్రగతి భవన్ అలాగే సెక్రటేరియట్, ప్రతి ఒక్క మంత్రి, ప్రతి ఒక్క ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్లు ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు సామాన్య మానవుడు కూడా వారి బాధలను తెలుపుకునేందుకు మంత్రుల వద్దకు, ఎమ్మెల్యేకు ప్రతి సోమవారం ఫిర్యాదులు ఇచ్చే విధంగా వెలుసుబాటు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. వికలాంగులు, మరుగుజ్జులైనటువంటి వారికి పలు ఉద్యోగ అవకాశాలు, యూనివర్సిటీల్లో అవకాశాలు కల్పిస్తున్నాం అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో 20 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్ర మాలు చేస్తున్నట్లు తెలిపారు. మేనేజ్మెంట్ కోటాలో వచ్చిన ఆ ఎమ్మెల్యే కరెంట్ బిల్లులు కట్టొద్దు అనడం వంటి వ్యాఖ్యలు మానుకోవాలన్నారు. వంద రోజులు తర్వాత మేమే కరె ంటు ఉచితంగా ఇస్తామన్నారు. కమిషన్ల వల్ల యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అంతా అవినీతి జరిగిందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల్ని సమీక్ష

మిగతా 2లో

సూర్య



# జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా రేసు రాములు గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన రేసు రాములు గౌడ్ ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన నియామక పత్రాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాములు గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు, జిల్లా పార్టీ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, యాస జనతా రెడ్డి, యల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, కాసోజు మదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# బోయ శ్రీనివాసుకు “వైద్య రత్న” అవార్డును




చిట్యాల, మేజర్‌న్యూస్ : గత 23 సం నుండి ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగా విద్యార్థులకు ప్రత్యేక విద్యను బోదిస్తూ, స్పీచ్ థెరపీ, జపాన్ టెక్నిక్స్ ద్వారా పోస్తురాల్ కరెక్ట్ చేస్తున్న ప్రత్యేక ఉపాద్యాయులు బోయ శ్రీనివాసులుకు పుడమి సాహితీ వేదిక వారు జాతీయ విద్యా వైద్య రత్న పురస్కారం ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి చేతులమీదుగా శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు.

# మీ బండారం బయటపెడతాం

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా దరఖాస్తులు ప్రజావాణికి వచ్చినవి రోడ్డుపై కానీ బయట కానీ ఎక్కడైనా కనిపిస్తే మాత్రం అధికారుల మీద చర్యలు తీసుకుంటామన్నారు. నల్లగొండ లో జర్నలిస్టుల సంఘానికి 10 ఎకరాల స్థలం కేటాయించి ఇస్తున్నామని అన్నారు. ఇంకా సరిపోకపోతే ఐదు ఎకరాల స్థలం ఇస్తామని తెలిపారు. ఆరు నెలల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుందని మంత్రి అన్నారు. త్వరలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం బండారం బయటపెడతామని అన్నారు. ధరణితో వేల ఎకరాల భూమిని లాక్కున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి కావాలంటే గతంలో ఎమ్మెల్యే సంతకం తప్పనిసరిగా కావాల్సి ఉండేది. కానీ నేడు అలా లేకుండా ఎమ్మెల్యే సంతకం కూడా అవకాశం లేకుండా అధికారుల చేతుల్లోనే పెట్టేటట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లక్షా 70 వేల కోట్ల రూపాయలు కాళేశ్వరం పేరు మీద కాంట్రాక్టర్ల పాలు చేశారన్నారు. తొందరలోనే బ్రాహ్మణ వెల్లాముల ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని అన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు డివిజన్ స్థాయి క్రీడా పోటీలను తహసీల్దార్ సాయగౌడ్ ప్రారంభించారు. కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంఈఓ సలీం షరీఫ్, ఆర్ఐ వెంకట్ నగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్రను అడ్డగించడం హేయమైన చర్య

## - దేశ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ - ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : అస్సాంలోని సోనిక్ పూర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను బిజెపి నాయకులు అడ్డుకోవడం హేయమైన చర్య అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత నవంబర్ లో 3000 వేల కిలోమీటర్ల యాత్రను నిర్వహించి కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందని, దేశానికే దిక్సూచిగా మారుతున్న రాహుల్ గాంధీని చూసి బిజెపి నాయకులు భయపడే ఇలాంటి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని దేశ శ్రేయస్సు కోసం పాటుపడి నాయకుడిని ఎవరు ఆపలేరని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకుడైన కేటీఆర్ కాంగ్రెస్ బిజెపి ఒక్కటేనని మాట్లాడడం సరికాదని తన సోదరి లిక్కర్ స్కాం విషయంలో ఎవరితో భేరసారాలు ఆడారో చెప్పాలన్నారు. అసత్య, నియంతృత్వ పాలన,నకిలీ కట్టడాలు, దళితులు, గిరిజనుల వంచన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మాట్లాడే హక్కు, అవకాశం వారికి లేదని అన్నారు. రాష్ట్రంలో, దేశంలో డైనమిక్ మంత్రులు ఉన్నారని ఇక ఎవరి ఆటలు సాగబోవుని, 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ రైతుల, శ్రామికుల,పేదల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో విజయకేతనం ఎగరవేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, నాయకులు కట్ట మల్లారెడ్డి,కళ్లెం కృష్ణారెడ్డి, పచ్చిపాల వెంకన్న, బండారు లింగారెడ్డి, వలమల్ల జయకర్, ఎస్.కె ఫజ్జుల్ రెహమాన్, జటంగి గణేష్, పసుల అశోక్ యాదవ్, తోణుకునూరి సైదులు, కొంగల నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో నల్లగొండకు అన్యాయం

## ఎస్ఎల్‌బిసి అంతర్భాగంలో దిండి ఎత్తిపోతల డిపిఆర్‌లను మార్చాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నల్లగొండ జిల్లా కు సాగునీరు అందిస్తామనటం అన్యాయమని ఎస్ఎల్‌బిసి అంతర్భాగంలోని దిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని అందుకు అవసరమైన డిపిఆర్లను మార్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పేరుతో 10 సంవత్సరాలు నల్లగొండ జిల్లాకు సాగు తాగునీరు అందించకుండా కాలయాపన చేసిందని అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు సాగు త్రాగునీరు నోచుకోక పోయాయని ఆరోపించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిని రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నక్కల గండి ద్వారా దిండి ప్రాజెక్టులోకి లిఫ్ట్ చేసి చర్లగూడెం రిజర్వాయర్ నింపాలని అన్నారు. బ్రాహ్మణ వెల్లలంల ప్రాజెక్టును కిష్టాపురం వరకు పొడిగించాలని కోరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల్లో బెల్ట్ షాపుల నిషేధాన్ని సిపిఐ స్వాగతిస్తూ ఆ పోరాటంలో సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లురి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను, సురిగి చలపతి పాల్గొన్నారు.

# పోలేపల్లి రాంనగర్‌లో గట్టు పీర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు

## తొమ్మిదవ వార్షికోత్సవం

## ముత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## పడకంటి జంగయ్య గౌడ్, ముజావర్ నిరంజన్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ లోని గట్టు పీర్ల దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు, తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహించినట్లు పడకంటి జంగయ్య గౌడ్, దర్గా కమిటీ సభ్యులు, పోలేపల్లి రాం నగర్ ప్రజలు తెలిపారు. ఈ దర్గా పూర్వకాలంలో నిర్మించబడివెనది. ఇది ఎంతో పవిత్రమైన దేవాలయం. కనుక 21.01. 2024 ఆదివారం నుండి 23.1 2024 మంగళవారం వరకు గట్టు పేర్లు దర్గా ఉర్సు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు..21 ఆదివారం రాత్రి 11 గంటల నుండి తెల్లవారితే 22వ తేదీ సోమవారం ఉదయం 5 గంటల వరకు పోలేపల్లి గ్రామపంచాయతీ నుండి గంధము వంటే పై భక్తజన సందోహంతో ఊరేగింపుగా వచ్చి దేవునికి భక్తులచే మొక్కులు తీర్చుకున్నారు.. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 23వ తేదీ మంగళవారం ఉదయం చిరాకులు (దీపారాధనలు) ఉంటాయని వారు తెలిపారు. ఉర్సు కార్యక్రమంలో నిర్వాహకులు పడకండి జంగయ్య గౌడ్, ముజావర్ నిరంజన్, మాల్ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### పాఠశాలలో

# ప్రార్థన చేయుచుండగా కుప్పకూలిన బాలిక

**- ఆస్పత్రికి వెళ్లేలోపే మృతి**
**- అనుమానం వ్యక్తం చేసిన తండ్రి**
**- ఆస్పత్రికి ఎదురుగా రోడ్డుపై ధర్నా**
**- విచారణ జరిపిస్తామని ఎమ్మెల్యే**
**- బాలిక కుటుంబంలో ఒక్కరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం**



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం లోని ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం ఉదయం పాఠశాల ప్రారంభానికి ముందు జరుగుతున్న ప్రార్థన సమయంలో 9వ తరగతికి చెందిన బాలిక దాసరి భార్గవి ప్రార్థన చేయుచుండగానే ఒక్కసారిగా స్పృహ తప్పి కుప్పకూలిపోయింది. ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు వెను వెంటనే బాలికను మొదటగా మెడికేర్ హాస్పిటల్ కొండమల్లేపల్లికి తీసుకు వెళ్ళగా వైద్యులు సీరియస్‌గా ఉన్నదని చెప్పడంతో వెంటనే అక్కడనుండి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లిలోపే విద్యార్థి మృతి చెందినదని పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో తేల్చారు. బాలిక ది సొంత గ్రామం పీఏపల్లి మండలం అంగడిపేట కావడంతో తండ్రి ఆంజనేయులు సమాచారం మేరకు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చారు. నిన్నటి వరకు బాగున్న విద్యార్థి భార్గవి ఒక్కసారిగా చనిపోవడం ఏంటి అంటూ అనుమానం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘం నాయకులు ఆస్పత్రి ఎదుట రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ధర్నా చేశారు. విద్యార్థి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విచారణ జరగనున్నట్లు ఎస్సై వీరబాబు తెలిపారు. విద్యార్థి మృతి అనుమానంపై రోడ్డుపై ధర్మ చేయడంతో సంఘటన స్థలం వద్దకు దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ చేరుకున్నారు. విద్యార్థి మృతి బై విచారణ జరపాలని పోలీసులను ఆదేశిస్తూ, విద్యార్థి కుటుంబం లో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని శాసనసభ్యులు బాలునాయక్ హామీ ఇవ్వడంతో సద్దుమణిగింది. మృతిచెందిన విద్యార్థిని పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న సంఘటన గుడిబండ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా తరలిస్తున్న 98 పశువులను పట్టుకొని గోశాలకు పంపించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జంగం శ్రీనివాస్ తెలిపారు.

# కే.వి.కే-లో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం పై శిక్షణ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వారి ఆర్థిక సాయంతో శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నందు శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై రెండు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శ్రీ.వి.అనిల్



కుమార్ సూర్యాపేట జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిలేషన్ షిప్ మేనేజర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పై శిక్షణ కార్యక్రమం అనేది ఈ యువతకు, రైతులకు, స్వయం ఉపాధితో పాటు అధిక ఆదాయాన్ని, పొందవచ్చునని తేనెటీగల వల్ల ఆదాయం ఆరోగ్యం ఉపాధి కూడా లభిస్తుందని తెలిపారు. తర్వాత శ్రీ. సుకుమార్ బ్రాంచ్ మేనేజర్ ఎస్బిఐ గడ్డిపల్లి, మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంక్ శాఖ పరంగా ఇతర సబ్సిడిలు, లోన్స్ రైతులు, యువతకు ఉపయోగించుకోవాలని వారికి ఎంతో సాయంగా ఉంటామని తెలిపారు. శ్రీ.డి. నరేష్ సీనియర్ సైంటిస్టు హెడ్ ఇంచార్జ్ మాట్లాడుతూ కే.వి.కే నందు జరిగే వివిధ శిక్షణా కార్యక్రమాల, ఉత్పత్తుల గురించి వివరించడం జరిగింది. ప్రదర్శన క్షేత్రాలైన జీవన ఎరువులు, అజోల్లా, బత్తాయి, మామిడి నర్సరీ శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.టీ.సీ మేనేజర్ వి.విక్రమ్, కే.వి.కే శాస్త్రవేత్తలు ఎన్. సుగంధి, డా॥టి.మాధురీ, ఎ.కిరణ్, కే.వి.కే సిబ్బంది, 115 మంది తేనెటీగల శిక్షణార్థులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మిత సబర్వాల్‌ను కలిసిన తాటికోల్ సర్పంచ్



దేవరకొండ, మేజర్‌న్యూస్ః దేవరకొండ నియోజకవర్గం తాటికోల్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో సర్పంచ్ల సమస్యలపై రాష్ట్ర సర్పంచ్‌ల కమిటి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సర్పంచ్‌లు అందరు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ స్మిత సబర్వాల్‌ని (స్టేట్ ఫైనాన్స్ కమీషన్ స్మిత సబర్వాల్)ను కలిసి సర్పంచ్‌లకు 6 నెలలు పదవీకాలం పొడిగించమని, 16 నెలల రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ పెండింగ్ బిల్లుల్ని గ్రామ పంచాయితీ లకు విడుదల చేయాలని ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ సర్పంచ్‌ల వ్యవస్థాపక అధ్యక్షుడు భుమన్నయాదవ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలు, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్, స్టేట్ జనరల్ సెక్రటరీ బిర్ల శంకర్, అధికార ప్రతినిధి పాండు గౌడ్, మహేందర్ రెడ్డి సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు హేస్సేన్ బి కుటుంబాన్ని పరామర్శించిన సామాజిక కార్యకర్త

### పగడాల సైదులు యాదవ్



తిరుమలగిరి(సాగర్), మేజర్‌న్యూస్ ః మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ టీచర్ కీ.శే. షేక్ అలీ భార్య ఇటీవల గుండె పోటుతో మృతి చెందింది. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సామాజిక కార్యకర్త సైదులు యాదవ్ సోమవారం ఆమె దశదిన కర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె కుమారుడు షేక్ రజాక్ భాషాకు, 10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుమలగిరి గ్రామంలో సుమారు 50 సంత్సరాల పాటు విద్యను అందించి, ఎంతో మంది విద్యార్తులకు క్రమ శిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించి, ఉన్నత స్థాయిలో నిలబడేలా వారిని తీర్చిదిద్దార న్నారు. రంజాన్, అలీలు ఎంతో మందికి విద్య నందిచారని గుర్తు చేశారు. అదే విధంగా వాళ్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యండి సుబాన్, ఖాదర్ వలి, అలిబాబు, అక్రం, హబీబ్, రహీం, రజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



చివ్వేంల, మేజర్‌న్యూస్ః శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం మండల పరిధిలో గుంజలూరు గ్రామంలో అయోధ్యలో అత్యంత వైభవంగా 500సంవత్సరాల తర్వాత బాలరాముని విగ్రహ పునఃప్రతిష్ట ఏర్పాటు సందర్భంగా శ్రీ ఆంజనేయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అందరి సహకారంతో గత రెండు రోజులుగా రామ భక్తమండలి సభ్యులందరూ ఆలయ ప్రాంగణం అంత శుభ్రం చేసి విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. బాలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ముందస్తు ఆలోచనతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో తెల్లవారుజామున 5:00 గంటల నుండి 10:00 గంటల వరకు పూజలు నిర్వహించారు. అనంతరం బాలరాముని పటాన్ని హనుమాన్ ఆలయం నుండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొంగరి అంజయ్య, పెదపోలు రాజశేఖర్ గౌడ్, పుల్లయ్య గౌడ్, ఉపేందర్ గౌడ్, వెంకన్న, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః మండలంలోని ఆకారం గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విధ్యార్థులకు సోమవారం ప్లేట్లు , గ్లాసులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కందాల భద్రారెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా పీఎసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డితో కలిసి విధ్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ఇంతియాజ్, గని వెంకటయ్య, వడ్లకోండ పరమేష్, నరిగ నరసింహ, లోడంగి మహేష్, మాదగోని కవిత రామలింగం, గుండ్ల పెల్లి సైదులు, అయితగోని శ్రావణ్, సైదులు, వలిచేటి ఇందిర సైదులు, కందాల విప్లవ్‌రెడ్డి పాల్గోన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు.

# ప్రజలు ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండాలి

## ఎమ్మెల్యే మందుల సామెల్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజలు ఆధ్యాత్మిక భావనను కలిగి ఉండాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బికుమల్ల గ్రామంలోని రామాలయంలో అయోధ్య రామ మందిరంలో నిర్వహించే బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించే సహస్ర అర్చన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలని ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి,రామసహాయం అనుపమ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ బొల్లేపల్లి అశోక్, గుర్రం సత్యనారాయణ, తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, నూతనకల్ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, యాస ఎల్లారెడ్డి, జనతా రెడ్డి, నరేష్, సుధాకర్, మస్కాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జైలుకు పోయే వ్యక్తి జగదీష్ రెడ్డే

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



*నల్లగొండ జిల్లా బ్యూరో*

తెలంగాణ కోసం మంత్రి పదవులను తృణపాయంగా విసిరికొట్టిన నాపై... మధ్యనిషేదంలో అక్రమంగా మందు అమ్మి జైలుకు పోయిన జగదీష్ రెడ్డి మాట్లాడటం విడ్డూరం. బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి ఫైర్. ప్రజలు నమస్తే పెడితే ఎక్కడ పని అడుగుతారో అని మోహం కిందకు వేసే అహంకార వ్యక్తి నిత్యం ప్రజల్లో ఉండే నాపై ఆరోపణలు చేస్తున్నాడు. యాదాద్రి విద్యుత్ ప్లాంట్ కుంభకోణం, భద్రాద్రి ప్లాంట్ లో అక్రమాలు, ఛ త్తిస్ ఘడ్ కరెంట్ కొనుగోళ్లు, దోపిడీలు బయట పెడుతున్నాననే నాపై ఆరోపణలు చేస్తున్నాడు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా విజిలెన్స్ విచారణ, సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ తర్వాత జగదీష్ రెడ్డిని జైలుకు వెళ్లకుండా ఎవ్వరు ఆపలేరు. ప్యారాగన్ స్లిప్పర్లు వేసుకున్న వ్యక్తి ఇవ్వాల వేల కోట్ల ఆస్తులు ఫామ్ హౌస్‌లు ఎట్టొచ్చినయి... తెలంగాణ ప్రజలకే చెప్పాలే. ఈ రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబం తర్వాత జైలుకు పోయే రెండో వ్యక్తి జగదీష్ రెడ్డే...కెసిఆర్ కుటుంబంలో బావ బామ్మర్ధులు తన్నుకుంటుంటే విషయం బయటికి పొక్కకుండా కెసిఆర్ ఆడించే జోకర్ జగదీష్ రెడ్డి. ఇలాంటి చిల్లర వ్యక్తి నిత్యం ప్రజల్లో,ప్రజల కోసం బతికే నాపై ఆరోపణలు చేస్తాడా... నల్లగొండ ప్రజలు జగదీష్ రెడ్డిని చూసి నవ్వుకుంటున్నారు అని అన్నారు.

# ఎమ్మెల్యే పద్మావతిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే పద్మావతిని గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే పద్మావతి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు.

# ఓటరుగా నమోదు గావించుటకు విస్తృత ప్రచారం నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

*ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో*



వరంగల్- ఖమ్మం- న ల్లగొండ పట్టభద్రుల (గ్యాడ్యుయేట్స్) నియోజవర్గ ఎమెల్సీ ఉప ఎన్నికలలో అర్హులైన పట్టభద్రులను ఓటర్‌గా నమోదు గావించుటకు విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కలిగించాలని రిటర్నింగ్ అధికారి, నల్లగొండ కలెక్టర్ హరి చందన దాసరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పట్టభద్రుల ఎం.ఎల్.సి నియోజకవర్గ ఉప ఎన్నికలపై నియోజకవర్గ పరిధిలోని నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన అదనపు కలెక్టర్‌లు(రెవెన్యూ), ఆర్.డి.ఓలు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కనీస వసతులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరినీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా అవగాహన కలిగించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమెల్సీ ఓటరుగా నమోదుకు క్వాలిఫయింగ్ తేదీ. 01.11.2023, అనగా ఈ క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 01.11.2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఇప్పుడు ఆ ఓటరు జాబితా చెల్లదని, అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాదారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందేనని కలెక్టర్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు 6.02.2024 ఆఖరు తేది అని తెలిపారు. ఫారం-18 దరఖాస్తులో గడువు తేదీలోగా గ్రాడ్యుయేట్, ఎపిక్ కార్డ్ సంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా మీ ఓటు హక్కు ఉన్న ఆర్.డి.ఓ. లేదా మండల తహశీల్దారుకు సమర్పించాలని లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోదలచినవారు ఛ్ఝ్ఝ్ఝ్ఝ ఝ్ఛు.ఏజీధి.ఙ్జీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 24.02.2024 నాడు డ్రాఫ్ట్ జాబితా పబ్లికేషన్ చేయనున్నట్లు, 24.02.2024 నుండి 14.03.2024 వరకు డ్రాఫ్ట్ జాబితాపై ఏమైనా క్లెయిమ్స్ లేదా ఆబ్జెక్షన్స్ ను ఫైల్ చేయవచ్చని తెలిపారు. 04.04.2024 నాడు తుది ఓటర్ల జాబితా పబ్లికేషన్ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు గుర్తించి కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లు ఏర్పాటు, బ్యాలెట్ లు ఎన్ని అందుబాటులో ఉన్నవి, ఎన్ని అవసరం నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని అదనపు కలెక్టర్‌లు, (రెవెన్యూ), ఆర్.డి.ఓ.లు సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణీయంగా రాముని బొమ్మ




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో గల శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో ఆలయంలో ప్రత్యేక పూజలుతో పాటు ఆలయం అలంకరణతో పాటు శ్రీ సీతారాముల గర్భగుడి ముందు శ్రీరాముడి బొమ్మలు ఆకర్షణీయంగా వేయడంతో భక్తులు అధికంగా తిలకించారు. ఆ శ్రీరాముడి బొమ్మతో భక్తులు సెల్ఫీ ఫోటోలను ఆకర్షింప చేశాయి. ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు, యల్.ఈ.డి స్క్రీన్ ఏర్పా టు చేసి భక్తులు అయోధ్యలో జరిగిన రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించే ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం హనుమాన్ శక్తి జాగరణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదంగా అన్నదానాన్ని స్వీకరించి అన్నదాత సుఖీభవ అంటూ పూర్తి చేశారు. ఈ పూజ కార్యక్రమాల్లో ఆలయ ప్రథమ పూజారి గణపతి అయ్యగారు, శివయ్య గారు, జయ ప్రకాష్ అయ్యగారు, శివప్రసాద్ అయ్యగారు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించి ప్రత్యేక నామ అర్చన కార్యక్రమాలు జరిపారు.

# బిఆర్ఎస్ నుండి సిపిఐలో చేరిన రేవెల్లి అంజయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రేవెల్లి అంజయ్య సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సమక్షంలో సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సమావేశానికి సురిగి చలపతి అధ్యక్షత వహించగా జిల్లా కార్యవర్గ సభ్యులు బోలుగూరి నరసింహ, గురుజ రామచంద్రం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, సహాయ కార్యదర్శి బండమీది యాదయ్య, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, ఈదులకంటి కైలాసం, దుబ్బ వెంకన్న, బండారు శంకర్, దయాకర్, ముత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాట బృందానికి డప్పులు అందజేసిన వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట బృందానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం డప్పు లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరకు సైదులు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, కాంగ్రెస్ మండల నాయకులు బొడ్డు శ్రీను,కురుపటి లింగయ్య,చెరకు యాదమ్మ, మేడబొయున శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, చెరకు శంకర్, కురుపటి యాదయ్య, కోరబోయున వాణి, మేడి మణెమ, కురుపటి రాధిక, జనపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి సూర్య పత్రిక

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పత్రిక సూర్య

## ముత్తు ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజలకు ప్రభుత్వానికి నిత్యం అందుబాటులో ఉండే పత్రిక సూర్య పత్రిక అని మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు అన్నారు. సోమవారం నేటి పత్రిక సూర్య క్యాలెండర్ ను ఆయన ఫౌండేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శిరీష, మొగిలి కిషన్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.



# అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా

# ఘనంగా పూజలు





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కోదాడ రంగని గుడిలో ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ చైర్మన్ రంగయ్య, ఈఓ, అర్చకులు రాఘవాచార్యులు, వేనేపల్లి శ్రీనివాసరావు, ధారా మధు, భక్తులు పాల్గొన్నారు.

**కోదాడ :** అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కోదాడలో





పండుగ వాతావరణం నెలకొన్నది. పట్టణంలో ర్యాలీలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలు చేశారు. స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రంగా థియేటర్ వద్ద అన్నదానం చేశారు. రాయపూడి వెంకటనారాయణ, యాదా సుధాకర్, నాగరాజు, జగిని ప్రసాద్, ఓరుగంటి ప్రభాకర్ పాల్గొన్నారు.

**నలంద స్ట్రీట్‌లో**

నలంద స్ట్రీట్‌లో రాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. వీధి వాసులు భారీగా హాజరయ్యారు. సందడి నెలకొన్నది.



**తుర్కపలి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో సోమవారం అయోధ్య నగరంలో రామ జన్మభూమి రామ మందిరం నిర్మాణం పూర్తైన సందర్భంగా బాలరాముని విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంను పురస్కరించుకొని గ్రామంలోని రాముని బండ వద్ద గల రామాలయంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద నుండి గ్రామ ప్రజలు యువకులతో కలిసి ర్యాలీగా బజనలు చేసుకుంటూ రామాలయం వద్దకు వెళ్లడం జరిగింది. అనంతరం గ్రామస్తులకు, భక్తులకు, అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్మోహన్ శర్మ, కరుణాకర్, ఉప సర్పంచ్ సిద్ధా రెడ్డి, వార్డు సభ్యులు, జేరిపోతుల చంద్రయ్య, పోతరాజ్ కృష్ణ, వెంకటేష్, చంద్రారెడ్డి, బాల్ శెట్టి, గణేష్, రమేష్ పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ





చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో రామజన్మభూమి అయోధ్యలోని రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక లక్ష్మీ గణపతి హోమాలు, పంచామృతాలతో అభిషేకం, లక్ష్మీ సహస్ర దేవి నామ కుంకుమార్చన కార్యక్రమాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మల్లెపల్లి తో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని దేవాలయాలలో సైతం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించి రాముని కొలువు తీరా పూజా కార్యక్రమాలు జరిపారు. ఆలయంలో అలంకరణ చేసి భక్తులు పూజలు, అర్చన కార్యక్రమాలు చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయంలోకి వచ్చిన భక్తులకు రాముని ప్రత్యేక నామాలను పెట్టి భక్తులురామ జపం చేశారు. ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని మహిళా భక్తులతో ఎంతో ఆకర్షనీయంగా ఘనంగా నిర్వహించారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరిగే సమయాన్ని భక్తులు తిలకించేలా ఆలయంలో ప్రత్యేక యల్ ఈ డి స్క్రీన్ ఏర్పాటు చేసి రామ జపం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జితేందర్ గుప్తా, కేతావత్ లాలు నాయక్ తో పాటు, ఆలయ కమిటీ పెద్దలు చైర్మన్ నాయిని మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడిగె బాలరాజు గౌడ్, ప్రముఖులు జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, పసునూరి యుగంధర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి దంపతులు, రామ్ రెడ్డి దంపతులు, చంద ధనంజయ దంపతులు, బూడిద వెంకటయ్య దంపతులు, బొడిగె సాంబశివ గౌడ్, బుడిగే శంకర్ గౌడ్, బూడిద మల్లేష్, నాయిని ప్రభాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, శంకర్, మహిళా భక్తులు వందలాదిగా పాల్గొన్నారు. ఆలయంలో అర్చకులు గణపతయ్య, శివయ్య, జయ ప్రకాష్, శివ ప్రసాద్ ప్రత్యేక వేదమంత్రాలతో పూజలు చేశారు. పూజల అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని హనుమాన్ శక్తి జాగరణ ఆధ్వర్యంలో యువజన విభాగం ఆధ్వర్యంలో జరిపారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో అయోధ్యలో



శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. చిట్యాల శివారులోని జాయ్ ఫుల్ ఫుడ్ కోర్టులో ఉన్న మిలిటరీ రాజన్న హొటల్ గ్రానియోస్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మునుగోడు :** అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా



సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రామాలయంలో ఉదయం తోరణలంకరణ, గణపతి పూజతో స్వామివార్ల కు పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తదనంతరం స్వామి వార్లకు మండల కేంద్రంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి ఆలయంలో మహిళలు బారి యెత్తున పాల్గొని అవరణలో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరుమాల్ల ప్రమోద్,పెరుమాల్ల కృష్ణయ్య, గొలి చెన్న కేశవుల్, ముచ్చపోతుల నర్సింహ, ముచ్చపోతుల శ్రీకాంత్, శిర్గమల్ల రమేష్, పెరుమాల్ల రాజీవ్, గోలి రామదాసు, ముచ్చపోతుల శ్రావన్, ఆలయ అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చారి, గాంధీ, మహిళలు పాల్గొన్నారు.

**తాళ్ల వెళ్ళంల గ్రామంలో :** చిట్యాల మండలం తాళ్ల వెళ్ళంల గ్రామంలో



సోమవారం అయోధ్య రామమందిరంలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో రామాలయంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, ఉప సర్పంచ్ పాన్గుల్ల అంజయ్యగౌడ్, నరసింహ పాల్గొన్నారు.

**చిట్యాల :** అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం బాలరాముని విగ్రహ ప్రాణ



ప్రతిష్ట సందర్భంగా చిట్యాల పట్టణంలోని శివాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాలకు ఆలయ అర్చకులు వాసుదేవ శర్మ అర్చకత్వంలో ఆలయ చైర్మన్ రంగా వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుస్సా శ్రీనివాస్, రంగా వీరయ్య, గంజి గోవర్ధన్, ఇరుకుల్ల శ్రీను, బొబ్బలి శివ, రెముడాల మధు, మేండే శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని



తుంగతుర్తి మండల కేంద్రంలోని భక్తులు ఒక పండుగలా ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు హాజరైనారు. నియోజకవర్గ ప్రజలను ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలని దేవుని ప్రార్థించినారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆలయానికి స్టోర్ రూమ్ కావాలి అని కోరగా తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయిస్తాఅని హామీ ఇచ్చారు. మహిళ భక్తులు వీధుల గుండా కోలాటాలు వేస్తూ శ్రీరాముని శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. చివరగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, సంకినేని రవీందర్రావు ఓరుగంటి సత్యనారాయణ పెండెం రామమూర్తి అజయ్ కుమార్ నరేష్ బండారు దయాకర్ సామా వెంకన్న పులి పంపుల సైదులు గౌడ్, శ్రీనివాసరావు, సంజీవ, గిరి తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ట్రాన్స్‌ఫర్‌లు, ప్రమోషన్స్‌లు వెంటనే చేపట్టాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : టిఎస్‌యూటీఎఫ్ టీచర్స్ భవన్, నల్గొండ నందు టీఎస్ యుటిఎఫ్ టిటిడబ్ల్యు ఆర్‌ఈఐఎస్ గురుకులం విభాగం ఉమ్మడి జిల్లా సమావేశం నిర్మాణం స్టేట్ జనరల్ సెక్రటరీ వి.హరిందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులుగా నల్గొండ జిల్లా టిఎస్‌యుటిఎఫ్ ట్రెజరర్ శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సింహా పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర టిఎస్‌యుటిఎఫ్, టిటిడబ్ల్యూఆర్‌ఇఐఎస్ గురుకుల విభాగం నాయకులు వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్, కార్యదర్శులు యమ్.పావని, కె.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్‌టిడబ్ల్యూ గురుకులం స్టేట్ జనరల్ సెక్రటరీ హరిందర్ రెడ్డి మాట్లాడుతూ వెల్ఫేర్ గురుకులంలో ట్రాన్స్ఫర్స్ మరియు ప్రమోషన్స్ వెంటనే చేపట్టాలిని, టీచర్స్ వత్తిడి తో పని చేస్తున్నారాతని కావున వత్తిడి తాగించేల చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ట్రెజరర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గురుకులంలో పారిటీ స్కేల్స్ ను హైకోర్టు సూచనల ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ సెలవు దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలని, ప్రత్యేక వార్డెన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ టి డబ్ల్యూ గురుకులం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ రవికిరణ్, పి.నాగరాజు, ఉమ్మడి జిల్లా ట్రజరర్‌గా అమరావతి ఎన్నికయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వైస్‌ప్రెసిడెంట్లుగా రాజకుమార్, సిహెచ్.శ్రీదేవిని ఎన్నుకున్నారు. అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శులుగా వి.బాగిని కుమార్, ఎన్.కర్ణాకర్ రెడ్డి, తబిత, పుతలీబాయ్, సంధ్య, సుధ, స్వప్న, శారదా ఎన్నికయ్యారు.

# రాముని మార్గంలో నడుద్దాం

## –నూకల నరసింహ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అయోధ్యలో భవ్య రామమందిరంలో బాలరాముడు ప్రాణప్రతిష్ట సందర్భంగా నల్లగొండ పానగల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్య నుండి ప్రత్యక్ష్య ప్రసారం తిలకిస్తూ భజనలు, రామనామ సకీర్తనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూకల నరసింహ రెడ్డి మాట్లాడుతూ మన భారతదేశపు శతబ్దిన్నర చరిత్ర విదేశీ దురాక్రమణదారులతో సాగించిన నిరంతర సంఘర్షణతో నిండి ఉంది. ప్రారంభంలో కొద్దిమంది, అప్పుడపుడు ఇక్కడి సంపదను దోచుకోవడం కోసం ఈ దేశంపై దాడి చేసేవారు. కానీ ఆ తరువాత పశ్చిమం నుండి సాగిన దాడులు ఇక్కడి సమాజాన్ని తీవ్రంగా నష్టపరచడమేకాక వేర్పాటువాద ధోరణిని కూడా తీసుకువచ్చాయి. సమాజంలో నిరాశ, నిస్పృహ, పరాజయ భావాలను నింపడానికి విదేశీ దురాక్రమణదారులు ఇక్కడి ధార్మిక స్థలాలు, మందిరాలపై దాడిచేసి, వాటిని ధ్వంసం చేశారు. ఇలా ఒక్కసారికాదు, అనేకసార్లు చేశారు. ఈ విధంగా భారతీయ సమాజాన్ని బలహీనపరచి దీర్ఘకాలం ఇక్కడ రాజ్యం చేయాలన్నది వారి ప్రయత్నం. అయోధ్యలో శ్రీరామ మందిరాన్ని కూడా ఇదే ఉద్దేశ్యంతో, లక్ష్యంతో ధ్వంసం చేశారు. దురాక్రమణకారుల ఈ లక్ష్యం కేవలం ఒక మందిరానికే పరిమితం కాలేదు. మొత్తం ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకోవాలన్నది వారి అసలు ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి పొతేపాక సాంబయ్య, మీడియా ఇంచార్జ్ పెరిక మునికుమార్, శ్రీకాంత్, మహేష్ యాదగిరి, నర్సింహా, రమేష్, రామస్వామి, వెంకన్న, సుజాత, లక్ష్మి, గీత, కవిత, రజిని, రూప, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఆలయ పూజారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా పూజల నిర్వహణ





నూతనకల్, మేజర్‌న్యూస్ : అయోధ్య రామ మందిరంలో నిర్వహిస్తున్న బాల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్మాణ దాత కాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, స్వస్తి పుణ్యా వచనం,నవగ్రహ మండపరాధన, శ్రీ అభయాంజనేయ స్వామి అభిషేక పూజ, శ్రీ రామ హోమం వంటి ప్రత్యేక పూజలను పండితులు తాటిపాముల శ్రీనాథ్ శాస్త్రి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాస నరేందర్, బొమ్మకంటి వెంకటరత్నం, బంటు సైదులు,బంటు గణేష్, పోడేటి సతీష్,ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ఏర్పాటు కై భూమి పూజ

## ఎమ్మెల్యే మందుల సామెల్



నాగారం, మేజర్‌న్యూస్ః నాగారం మండల కేంద్రంలో సోమవారం స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రామంలో మంచినీటి కొరత ఉందని ప్రాజాపాలన కార్యక్ర మంలో దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ప్రజల సమస్యలు తీర్చడమే ప్రథమ కర్తవ్యంగా భావించి తన సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పూనుకున్నారని అన్నారు. గత పాలకుల పాలనలో 9 సంవత్సరాలు తీవ్ర మంచి నీటి సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. నెల రోజుల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు మంచి నీటిని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు, మండల నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం, అనంతుల వెంకటయ్య, పానుగంటి నరసింహారెడ్డి, కన్నెబోయిన అంజయ్య, పాశం యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో రాములోరి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు

## ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించిన మహిళలు

## మాల్ వీటి నగర్, చింతపల్లిలో

## ఘనంగా శోభయాత్ర





చింతపల్లి, మేజర్‌న్యూస్ : అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ట ను పురస్కరించుకొని మాల్ పట్టణం లోని పలు దేవాలయాలతో పాటు, ఇళ్లల్లో మహిళలు సోమవారము శ్రీరాముని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటిలోని మహిళలు శ్రీ ఉత్సవమూర్తులకు ప్రత్యేక శ్రీరాముని ప్రతిష్టా కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీరాముల వారి గొప్పతనాన్ని గురించి తెలుసుకున్నారు .అనంతరం వడపప్పు బెల్లం పానకం తో పాటు ప్రసాదాలు చేసి శ్రీరామునికి సమర్పించారు. సాయంకాలం వేళలో ప్రతి ఇంటిలో మహిళలు ప్రత్యేకంగా దీపాలను పెట్టారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచిపెట్టారు. చింతపల్లి సాయి మందిరం తో పాటు రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాల్ వెంకటేశ్వర్ నగర్ మార్వాడి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .మాల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు సాయంత్రము శోభాయాత్ర నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, బిజెపి కార్యకర్తలు, గ్రామ పెద్దలు ,వివిధ పార్టీల నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదంతో మాల్ మార్కెట్ మారి మ్రోగిపోయింది. శ్రీరాముని శోభయాత్ర సందర్భంగా చింతపల్లి పోలీసులు పర్యవేక్షించారు.

# టాలెంట్ టెస్ట్‌లో జెడ్పిహెచ్‌ఎస్ విద్యార్థుల ప్రతిభ



మోత్కూర్, మేజర్ న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థినిలు పాల్గొని ప్రతిభ కనపర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలకు చెందిన సి.హెచ్ తేజశ్రీ ప్రథమ, పి.సరయుశ్రీ ద్వితీయ స్థానాలు కైవసం చేసకున్నారని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడుతో పాటు మాథ్స్ టీచర్లు జి.రవి, జె.ప్రవీణ్ కుమార్, జి. మంజుల, డి.వెంకటయ్యలు అభినందించారు.

# శ్రీరామ చంద్రుడు ప్రజల గుండెల్లో ఆత్మారాముడై వెలుగొందుతున్నాడు

## పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సీతారాముల చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు గిరిధర్ ఆహ్వానం మేరకు అల్లాపూర్ డివిజన్ న్యూ రామారావు నగర్ కాలనీలో, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో రామారావు నగర్ కాలనీలోని ప్రసన్నంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మూసాపేట డివిజన్ లో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడు అందరివాడు అందుకే తరతరాలుగా ప్రజల గుండెల్లో ఆత్మారాముడై వెలుగొందుతున్నాడని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే శ్రీరామ చరితం చెబుతుందన్నారు. ఆయన సూచించిన మార్గం నేడు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు. శ్రీరాముని కృపెప కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రజలందరిపైన ఉండాలని ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పురేందర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మూసాపేట డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లేష్ యాదవ్, బాల రాజు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర సేవకుల పోరాట ఫలితంగానే శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ

## గవర్నర్ బండారు దత్తాత్రేయ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కర సేవకుల పోరాట ఫలమే అయోధ్య రామ జన్మభూమి మందిర నిర్మాణం అని గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు అన్నారు. అయోధ్యలో శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయం విజయ శ్రీ భవన్ దగ్గర వైభవంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు రాములవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములవారి ఆశీస్సులతో దేశంలో రామరాజ్యం స్థాపన జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయోధ్య రామ జన్మభూమి కోసం పోరాడిన విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షులు అశోక్ సింగల్ గారు ధన్యులని కొనియాడారు. సింగల్ గారు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ గారికి పోలీసులు గౌరవ వందనం అందజేశారు. తదనంతరం ఎల్ఈడి ద్వారా అయోధ్య నుంచి ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా టీవీలు వీక్షిస్తూ తలపై అక్షింతలు వేసుకొని స్వామివారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంతో పాటు పరిసర ప్రదేశాలన్నింటిని అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాషాయ జెండాలు తోరణాలతో ప్రత్యేక శోభను సంతరించారు. కార్యక్రమం నిర్వహిస్తున్నంత సేపు జై శ్రీరామ్ నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. భక్తిశ్రద్ధలతో శ్రీరామ జపం చేస్తూ భజనలు పూర్తి చేశారు. అనంతరం మిఠాయిలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి శ్రీ సత్యం జీ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి పండరినాథ్, నాయకులు జగదీశ్వర్, పగుడాకుల బాలస్వామి, శివరాములు, వాణి సక్కుబాయి, వీరేష్, జీవన్, తిరుపతి, శ్రీనివాసు లు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రీరాంలాల ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

- బిజెపి రాజకీయ మహోత్సవంగా మార్చడం గర్హనీయం
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అయోధ్యలో రామమందిరం శ్రీ రామ్ లాల ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సీతరమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం, రామ్ ధున్, మహా హారతి, మహాప్రసాద్ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, మంజుశ్రీ దంపతులు సీతరమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించగా, ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఆప్ మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జిల్లోజు హేమ. నర్సింగ్ యమునా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ....బీజేపీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రామమందిరాన్ని, మతాన్ని ఉపయోగించుకుంటోందని, శ్రీ రామ్ లాల ప్రాణప్రతిష్ట ను అతిపెద్ద ఓటరు చేరువ కార్యక్రమంగా బీజేపీ మార్చివేసిందని విమర్శించారు. దేశంలో నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో అల్లాడుతున్న పేద ప్రజల ఆకలి తీర్చకుండా కేవలం 2024 లోక్సభ ఎన్నికల ఓట్ల కోసం, అధికారం కోసం మత రాజకీయాలు చేస్తూ బీజేపీ శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. దేశంలో ప్రతి ఒక్కరూ, వారి మతం లేదా కులంతో సంబంధం లేకుండా గౌరవం పొందాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా జీవించాలని కోరుతూ అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించిన సందర్భంగా హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం, రామ్ ధున్, మహా హారతి, మహాప్రసాద్ కార్యక్రమాలు చేయాలనీ

ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆప్ శ్రేణులకు పిలుపునిచ్చారని, ఓట్ల కోసం, విభజన రాజకీయాలు చేయడం కోసం కాదని, రామరాజ్యం నుండి ప్రేరణ పొంది ఆమ్ ఆద్మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తుందని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, టి. రాకేష్ సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం

## -ప్రముఖ వైద్యులు సి ఎల్ వెంకట్రావు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు సిఎల్ వెంకట్రావు అన్నారు. సోమాజిగూడలోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆల్కవిస్ పేరుతో తీసుకొచ్చిన నీటిని నగరానికి చెందిన రవి ప్రకాష్ తో కలిసి మార్కెట్లకు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను అత్యధిక శాతం నీటి కారణంగానే ఏర్పడుతున్నాయని అన్నారు. ఎముకలలో పట్టుతం తగ్గిపోవడం, జీర్ణ సమస్యలు, మహిళలలో సంతానలేని సమస్యలు వంటి ఎన్నో రకాల అనారోగ్యాలకు నీరే కారణం అవుతున్నాయని అన్నారు. ఆర్ ఓ వాటర్ మరింత ప్రమాదకరమని అన్నారు. గతంలో పెద్ద ప్రమాదాలు అయితే తప్ప ఎముకలు విరిగేవి కావని ప్రస్తుతం చిన్నపాటి ప్రమాదాలకే ఎముకలు గుల్ల అవుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పోషకాలతో కూడిన ఆల్కలైన్ వాటర్ ను సేవించడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని అన్నారు. అవకాశమున్న ప్రతివారు ఆల్కలై వాటర్ ని సేవించాలని సూచించారు.

# శ్రీ రామాంజనేయ ఆలయాలలో పోటెత్తిన భక్తజనం

## వీధి వాడలలో రామనామ స్మరణంతో భక్తుల కోలాహలం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో శ్రీరామ వీరాంజనేయ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి కాలనీలో భక్తులు రామనామస్మరణంతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమా లను చేపట్టారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో అయోధ్య శ్రీ రామ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయానికి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించు కున్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ ఛైర్మన్, ధర్మకర్తలు, అర్చకులు సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# అయోధ్య శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని లైవ్ స్క్రీన్ ప్రోగ్రాంలో వీక్షించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: అయోధ్యలోని శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఏఎస్ సదన్ డివిజన్ లోని ఇంద్రప్రస్థ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి శ్రీ సీతారాముల అభిషేకం నిర్వహించడం జరిగింది, అయోధ్య శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ స్క్రీన్ ప్రోగ్రాం భక్తులతో కలిసి వీక్షించారు జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర సెక్రెటరీ ప్రకాష్ రెడ్డి, రేణుక ముదిరాజ్, రమాదేవి,అమర్నాథ్ రెడ్డి,శీను, గిరిధర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి , నరహరి, జనార్దన్ రెడ్డి, కొండల్ రెడ్డి, విజయ రెడ్డి, భక్తులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వడపర్తి పాఠశాలలో "జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు"

## – జిల్లా అధికారి రవింధర్



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ ః జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా యాదాద్రిభువనగిరి జిల్లా రవాణాశాఖాధికారి రవింధర్ ఆద్వర్యంలో భువనగిరి మండల పరిదిలోని వడపర్తి గ్రామ సమీపంలోని పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా జిల్లా రవాణాశాఖాధికారి రవింధర్ పాల్గోని మాటలాడుతు 18 సంవత్సరాలు నిండని వారు మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లేని వారు వాహనంలు నడుపుట చట్టరీత్య నేరం అని తెల్పారు.ప్రభుత్వ నిబంధనలు ఉలంఘిం చిన వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని తెల్పారు.18 సంవత్సరాలు నిండని వారికి వాహనం ఇచ్చినట్లైతే అతని పైన మరియు వారి తల్లిదండ్రులపైన కేసులు పెడుతామని తెల్పారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనాలను నడిపిన వారిపైన,వారి తల్లిదండ్రులపైన మరియు వాహన యజమానిపైన కూడ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెల్పారు.అందుకు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వాహనం నడుపుచున్నప్పుడు తప్పక ఎల్మెట్ ధరించాలని లేనిచో ప్రమాదాలు జరిగినప్పుడు జరుగు అనార్దాలను జిల్లా అధికారి రవింధర్ వివరించారు.ఈ వారోత్సవాలు ఈనెల 15 నుండి వచ్చే నెల 14వ తేది వరకు నిర్వహించబడుతుందని తెల్పారు.ఈ సందర్భంగా అధికారి రవిందర్ మాటలాడుతు ముందుగా విద్యార్థులకు వివరించడం జరిగితే, వారు తమ తల్లిదండ్రులకు వివరిస్తారని తెల్పారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

# దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## హరి చందన దాసరి

*నల్లగొండ జిల్లా బ్యూరో*



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి దరఖాస్తులు స్వీకరించారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మిల్క్ సెంటర్ ప్రారంభోత్సవం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వీటి.నగర్‌లో శ్రీలక్ష్మి వెంకటేశ్వర మిల్క్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు. తమ్మడగొని శంకర్, దేశిడి శివ, దోటి శివ, గ్రామ పెద్దలు ఊరే లక్ష్మణ్, కొండూరు శీను, ఉప్పల రమేష్, గ్యార పోశయ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.



# కెవిపిఎస్ మహనీయుల స్ఫూర్తి క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమాజంలో వేలునుకున్న అసమానతలు కుల వివక్షకు వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన మహనీయులు సామాజిక తత్వవేత్తలు మనందరికీ మార్గదర్శకులని, ఆ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేయడం అభినందనీయమని రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందించారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా కెవిపిఎస్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కెవిపిఎస్ జిల్లా నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం కేవిపియస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం కెవిపిఎస్ పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలను సాధించిందని అన్నారు. అదే విధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ద్వారా రావలసిన నిధులు పక్కదారి పడుతున్నాయని దళిత గిరిజనులకు అందవలసిన నిధులను దారి మళ్లించకుండా దళితుల అభ్యున్నతికే ఖర్చు చేయాలని అన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష అంటరానితనం సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్



జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను రాష్ట్ర కమిటీ సభ్యులు పరుష రాములు జిట్టా నాగేష్ కోడి రెక్క రాధిక చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ జిల్లా ఆఫీసు బేరర్స్ దైద శ్రీను, గాదే నరసింహ, బొల్లు రవీందర్, ఒంటెపాక కృష్ణ, చిలుముల రామస్వామి, దండు రవి, తక్కెళ్ళపల్లి శ్యామ్, దైద దేవయ్య, దున్న అచాలు, బొల్లంపల్లి రవి, మేకల వెంకన్న, కొత్త ప్రసాదు, మాతంగి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర రహదారులు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*నల్లగొండ జిల్లా బ్యూరో*

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు రాష్ట్ర రోడ్డు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి కార్యక్ర మంలో మంత్రి కోమటిరెడ్డి, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, స్థానిక అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారం చేయాలని అక్కడి కక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లో కరెంట్ సరఫరా సమస్య లేకుండా విద్యుత్ శాఖకు నిధులు మంజూరు చేసినట్లు, ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్ ఈ ని ఆదేశించారు. అంతరాయం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి టెండర్ పిలిచి పనులు చే పట్టాలని, నల్లగొండ పట్టణం లో కూడా విద్యుత్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజావాణి లో ప్రజల నుండి అందిన వినతులు అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి దరఖాస్తుదారులు రిప్లై పంపాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం నిర్లక్ష్యం చేసే అధికారుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల గుండె చప్పుడు వినే కార్యక్రమం ప్రజా వాణి కార్యక్రమం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్‌లో సామాన్యుల సమస్యలు వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు వినతులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఒక కోటి 50 లక్షల దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం చూపే ప్రజావాణి లో కలెక్టర్ తో కలిసి పాల్గొనడం జరిగిందని, ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయాటానికి కట్టుబడి వుందని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక



వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు, 200 యూనిట్ ల ఉచిత కరెంట్, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, 500 రూ.లకు గ్యాస్ సిలిండర్, పెన్షన్లు అమలు చేస్తామని తెలిపారు. 20 కోట్ల రూ.లతో ఐ టి ఐ వద్ద నిరుద్యోగ యువతకు శిక్షణ నందించేలా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు, ఈనెల 26 న శంకు స్థాపన వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సాగు నీటి పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కి కలెక్టర్ వద్ద 10 ఎకరాల స్థలంలో లే అవుట్, రోడ్లు పూర్తి చేసి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. ఏ.యం.ఆర్.పి. ప్రాజెక్టు 510 కోట్ల రూ.లతో లైనింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని, 350 కోట్ల రూ.లతో డిస్ట్రిబ్యూటరీ లు కూడా రిపేర్‌లు చేయనున్నట్లు తెలిపారు. ఎస్.ఎల్.బి.సి కెనాల్ పనులు వ్యయం పెరిగినందున ప్రభుత్వ ఆమోదం తో పనులు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటిపడావో



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల పరిధిలోని చింతగూడెం గ్రామం జి.ప.ఉన్నత పాఠశాలలో స్థానిక అంగన్వాడీ టీచర్ యమున ఆధ్వర్యంలో నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి టీచర్ యమున మాట్లాడుతూ విద్యార్థినులకు కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని తెలియ జేయడం జరిగింది. బాలికలు ఉన్నత చదువులు చదువుకోవాలి. పలువురు గొప్ప ఉన్నత స్థాయిలో వున్న మహిళలను ఆదర్శంగా తీసుకో వాలని సామాజిక అవగాహనతో మెలగాలని నేటి చట్టాలు బాలికలు మహిళలను కాపాడటంలో అనుకూలంగా వున్నాయి. కాబట్టి ధైర్యంగా చదువుకోవాలని వారిని చైతన్య పరిచారు. ఈ కార్యమంలో యమున జి.ప.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమారెడ్డి, ఉపాధ్యాయులు శ్యామ్, లింగయ్య, మధు, శ్రీను,సుజాత గ్రామస్థులు పాల్గొన్నారు.